# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం 23 సెప్టెంబర్2024

Digital Edition


# తిరుమల లడ్డూ పై నిజానిజాలు వెలికితీయాలి

**ప్రజా గొంతుక డెస్క్**



తిరుమల లడ్డూ వ్యవహారంలో తమపై తీవ్ర ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. శ్రీవారి లడ్డూ కల్తీ అంశంలో నిజానిజాలు వెలికితీయాలని తన లేఖలో కోరారు. చంద్రబాబు అసత్య ప్రచారాలు చేస్తున్నాడంటూ ఆరోపించారు. 100 రోజుల అసమర్థ పాలన నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చారని జగన్ తన లేఖలో పేర్కొన్నారు.ఈ వివాదంతో కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని, తిరుమల సంప్రదాయాలపై అపోహలు పెంచే విధంగా ప్రచారం చేస్తున్నారని వివరించారు. ఇది ఎంతో సున్నితమైన అంశం అని, దీన్ని రాజకీయాల కోసం వాడుకుంటున్నారని జగన్ తన లేఖలో విమర్శించారు. చంద్రబాబు తన రాజకీయ అవసరాల కోసం ముఖ్యమంత్రి పదవికి అప్రదిష్ఠ తెచ్చేలా వ్యవహరిస్తున్నారని, టీటీడీ ప్రతిష్ఠను దిగజార్చిన చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలని ప్రధాని మోదీని కోరారు.

# హైడ్రాకి వ్యతిరేకం కాదు

**ప్రజా గొంతుక డెస్క్**



అమృత్ పథకం అక్రమాలపై ఫిర్యాదు చేస్తే కేంద్రం విచారిస్తుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు ఓటుకు నోటుకు కేసు ఎందుకు విచారణ జరపలేదన ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ ఎస్ లోపాయికారీ ఒప్పందం ఉందని ఆరోపించారు.కరీంనగర్ లో ఆయన మీడియా తో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అవినీతిలోకి కూరుకుపోయిందని బండి అన్నారు. కొంతమంది కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు.తాను హైడ్రాకి వ్యతిరేకం కాదని కేంద్ర మంత్రి అన్నారు. అక్రమ కట్టడాలకు కారణమైన బీఆర్ ఎస్ నేతలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. నిష్పాక్షిపాతంగా కూల్చివేతలు చేపట్టాలన్నారు. చెరువులు ఆక్రమించిన ఎంతటి వారియినా చర్య తీసుకోవాలన్నారు.తిరుపతి లడ్డూ ప్రసాదంలో కల్తీ హిందూ ధర్మంపై దాడి అని బండి అన్నారు. తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వాడటం హిందువుల మనోభావాలు ను దెబ్బ తీయడమే అని అన్నారు. పవిత్రమైన తిరుమల ప్రసాదంలో కల్తీ చేశారని ఆరోపణలు చేయడం సిగుచేటన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వివాదంపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా దృష్టి సారించారని చెప్పారు.టీటీడీలో అన్యమతస్తులకు చోటు కల్పించకూడదని అన్నారు.

# లడ్డూ కల్తీపై ప్రాయశ్చిత్త దీక్ష

**ప్రజా గొంతుక డెస్క్**



ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తిరుమల లడ్డూ కల్తీపై ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. గుంటూరు జిల్లా నంబూరులోని దశావతార వేంకటేశ్వరస్వామి ఆలయంలో దీక్షను స్వీకరించారు. అంతకుముందు ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. 11 రోజుల పాటు దీక్ష అనంతరం తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. తిరుపతిలో కల్తీ నెయ్యి అంశంపై దోషులకు శిక్ష పడాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అక్రమాలు జరుగుతున్నా, అపవిత్రం చేస్తున్నా టీటీడీ బోర్డు ఏం చేస్తుందని ప్రశ్నించారు.ఏ మతంపై దాడి జరిగినా ప్రశ్నిస్తాం.. కల్తీ నెయ్యి వ్యవహారం, టీటీడీలో అవకతవకలపై కేబినెట్, అసెంబ్లీలో చర్చ జరగాలని ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు. తమకు ఉపాధి కల్పించిన దేవదేవుడు కొలువైన తిరుపతిలో అక్రమాలు జరుగుతుంటే ఉద్యోగులు ఎందుకు ప్రశ్నించలేకపోయారని అన్నారు. ఈవో ధర్మారెడ్డికి భయపడిపోయారా? అని ప్రశ్నించారు.తప్పును తప్పు అని చెప్పకుంటే ఎలా? జరిగిన దారుణంపై మాట్లాడకుండా ఎలా ఉండగలమని మాజీ సీఎం జగన్ను ఉద్దేశించి పవన్ ఫైర్ అయ్యారు. కోపం రాదా? వేదన ఉంది. మాట్లాడతాం అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఇదే చర్చిలోనో, మసీదులో జరిగితే ఊరుకుంటారా? అని జగన్ మోహన్ రెడ్డిని నిలదీశారు. ఏ మతంపై దాడి జరిగినా ఇలాగే స్పందిస్తాం.. పరస్పర విశ్వాసాలను గౌరవించుకుంటామని పవన్ స్పష్టం చేశారు.



# పొంగులేటి కి కేటీఆర్ సవాల్

**ప్రజా గొంతుక డెస్క్**

అమృత్ టెండర్లలో తప్పు జరగలేదని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి సవాల్ను స్వీకరిస్తున్నానని చెప్పారు.హైదరాబాద్ తెలంగాణ భవన్లో లో పార్టీ నేతలతో కలిసి ఆదివారం మీడియాతో మాట్లాడారు. సవాల్ స్వీకరిస్తున్నా.. "నిన్న ఒక మంత్రి తప్పు జరిగిందని నిరూపిస్తే రాజీనామా చేస్తానని బిల్డప్ ఇచ్చారు. ఆయనకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇద్దరం కలిసి హైకోర్టు సీజే దగ్గరకి పోదాం.. వెంటనే సిట్టింగ్ జడ్జితోని ఎంక్వయిరీ చేయిద్దాం. సిట్టింగ్ జడ్జి గనుక ఇందులో తప్పులు ఏం జరగలేదు అంటే.. నేనే రాజకీయ సన్యాసం చేస్తా. హైకోర్టు సీజే దగ్గరికి రావడానికి ఆ మంత్రికి ఇబ్బంది ఉంది అంటే డేట్, ఫిక్స్ చేయండి.. ఇద్దరం కలిసి కేంద్రంలో ఉండే సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ దగ్గరికి పోదాం" అని కేటీఆర్ తేల్చి చెప్పారు.మంత్రికి, ముఖ్యమంత్రికి ఒకటే చెప్తున్నానని, ఇప్పటికైనా ఆ టెండర్లు రద్దు చేయాలని అన్నారు.బీఆర్ఎస్ పాలనలో సింగరేణి అద్భుత ప్రగతి సాధించిందని కేటీఆర్ అన్నారు. పదేండ్లలో సింగరేణి లాభాలు గణనీయంగా పెరిగాయన్నారు. లాభాల్లో కార్మికుల వాటా పెంచుకుంటూ వచ్చామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో పది పైసల వాటా మాత్రమే ఇచ్చారని గుర్తుచేశారు. టీడీపీ పాలన ఉన్న ఐదేండ్లలో 10 పైసల వాటా మాత్రమే ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో 11 పైసల నుంచి 20 పైసల వరకు మాత్రమే ఇచ్చారన్నారు. 1999 నుంచి 2014 వరకు కేవలం రూ.376 కోట్లు మాత్రమే సింగరేణి కార్మికులకు ఇచ్చారు. కాంగ్రెస్ పాలనతో లాభాలు ఎన్నడూ ?400 కోట్లు దాటలేదు. లాభాలను వెయ్యి కోట్లు దాటించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే. తొమ్మిదిన్నరేండ్లలో తాము ?2,780 కోట్లు ఇచ్చామని చెప్పారు

# గిన్నిస్ రికార్డ్స్ లో చిరుకు చోటు..




**ప్రజా గొంతుక డెస్క్**

భారత అత్యున్నత పురస్కారాలను ఎన్నో అందుకున్న మెగాస్టార్ చిరంజీవి ఇప్పుడు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ చేరారు. ఈ శుభవార్తతో ఆయన అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు. తెలుగు సినిమా చరిత్రలో ఎన్నో తిరుగులేని రికార్డ్స్ కొల్లగొట్టిన చిరు ఎందరినో తన అభిమానులుగా మార్చుకున్నారు. ఇప్పటికే భారత ప్రభుత్వం నుంచి పద్మభూషణ్, పద్మ విభూషణ్ అవార్డులతో పాటు డాక్టరేట్ను కూడా ఆయన అందుకున్నారు.ప్రపంచవ్యాప్తంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గురించి తెలియని వారుండరు. చాలామంది ఈ గిన్నిస్ బుక్లో చోటు సంపాదించడం కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. కానీ, కొందరికి నిరాశే మిగులుతుంది. అయితే, టాలీవుడ్ మెగాస్టారు ఆ గౌరవం వెతుక్కుంటూ వచ్చింది.

# మెడిటేషన్ తో మనుషుల్లో ప్రశాంతత

**ప్రజా గొంతుక డెస్క్**




యువతతోనే సమాజ మార్పు సాధ్యమని టూరిజం కల్చరల్ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం నందిగామ మండలం కన్హ శాంతివనం మూడో రోజు అంతర్జాతీయ యువ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా జూపల్లి, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ హాజరయ్యారు.మంత్రి జూపల్లి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున యువత హాజరవ్వడం గొప్ప విషయమన్నారు. మానవత్వం, దయ అలవర్చుకోవాలిప్రస్తుతం సమాజంలోని సమస్యలకు మనుష్యుల ఆలోచనలే కారణమని మంత్రి జూపల్లి అన్నారు. మెడిటేషన్ ద్వారా మనుషుల్లో ప్రశాంతతతో మంచి ఆలోచనలు వస్తాయన్నారు. ధ్యానం అనేది ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. యువత మానవత్వం, సమానత్వం, దయాగుణాలు అలవర్చుకోవాలన్నారు యువత తల్చుకుంటే ఎలాంటి మార్పునైనా తీసుకురాగలదాన్నారు.

# ఆదర్శ పాఠశాలలో బోధించుటకు

## అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జి . శ్రీనివాస్ మాట్లాడుతూ. ఆదర్శ పాఠశాలలో హెచ్ బి టి బోధించుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నారు. పీజీటీ – మాథ్స్ –2 మరియు పి జి టి–సివిక్స్ –1 యూ పీజీ , బీఈడీ , టెట్ ఎస్ఓ సబ్జెక్టు కూడా బోధించ గలిగిన అభ్యర్థులు ఈ నెల 24 వ తేదీ లోపు అభ్యర్థులు ఆదర్శ పాఠశాల ఓదెల నందు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరై ఆదర్శ పాఠశాల ఓదెల నందు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# కృష్ణ గౌడ్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భగత్

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



గుర్రంపోడ్ మండలం, కొప్పోల్ గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అయితగోని కృష్ణ గౌడ్ తండ్రి రామచంద్ర గౌడ్ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ పరామర్శించారు ఈ కార్యక్రమం లో మండల అధికార ప్రతినిధి సింగం ప్రవీణ్, సీనియర్ నాయకులు మేకల వెంక రెడ్డి, అంజయ్య , ఉపేందర్ రెడ్డి , కమలాకర్ కొట్ర శీను, కుమార్ ,జానీ ,వెంకన్న నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

# దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా జంగం మల్లయ్య గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలకు ఏకగ్రీవంగా అధ్యక్షునిగా జంగం మల్లయ్య గౌడ్, ఉపాధ్యక్షుడిగా గుండుమల్ల ఆనంద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్యంగా కమిటీ దారులు ప్రధాన కార్యదర్శి బోలసాని బాల్ రెడ్డి,కోశాధికారిగా మందుల శంకర్, అదేవిధంగా కార్యవర్గ సభ్యులు మాలే రఘు, వెన్న చెట్టి అంజులయ్య,కురుంపల్లి నర్సింలు,షాబాద్ శ్రీనివాస్, అవుసల విజయ్ కుమార్,గోపాల్ నాయక్,ఏం కంటి యాదయ్య, వెన్నచటి వెంకటేష్,పోటి చంద్రయ్య,పసుల మల్లయ్య,గాదె మొగులయ్య,మేరుగు నరేష్,పి. చిన్నయ్య ఉన్నారు. కమిటీ సలహాదారులుగా ఏ.రాములు, భీమ్ సింగ్,చవాన్,కావలి నరసింహులు,గాదె రామయ్య, వాడేలా బాలచంద్రయ్య,కే.రాంజీ, మాలే రామచంద్రయ్య,వాడేలా కిష్టయ్య,ధ్యానముని నర్సింలు,నీల రాఘవేందర్ ఉన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ తేదీ 03–10–2024 నుండి13–10–2024 వరకు ఉత్సవాలు నిర్వహించడం మరియు కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు,వివిధ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మన ఆరోగ్యం మన చిరునవ్వుతో

జీవితం లో మనతో తోడుగా నిలిచే స్నేహం మన చిరునవ్వు..అది కొత్త స్నేహాన్ని పరిచయం చేస్తుంది..ఈర్ష్య ద్వేషాల నడుమ సాగే శత్రువును సైతం మిత్రున్ని చేస్తుంది...చిరునవ్వు అనే స్నేహితుడుతో పలకరించే ఆ పలకరింపు దీన స్థితిలో ఉన్న మన స్నేహితుల భాదలను తరిమికొడుతుంది...మన మోముపై కలిసి మెలిసి ఉండి శాంతియుతమైన సమాజాన్ని రూపొదిస్తుంది.. సమాజహితానికి దోహదపడే తత్వం మన చిరునవ్వుకే ఉంది..నవ్వుతూ నవ్విస్తూ హాయిగా జీవితాన్ని సంతోషమయం చేయడమే మానవ తత్వం..ఆరోగ్యం అనే స్నేహాన్ని పొందాలంటే చిరు నవ్వు అనే స్నేహితుడుతో ఎప్పుడూ కలిసి మెలిసి ఉండాలి....మీ తంగెళ్ళపల్లి శంకరాచారి (కవి, రచయిత )

# సిపిఎం బోనకల్ గ్రామ నూతన

# కార్యదర్శిగా ఉప్పర




ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్

బోనకల్ సిపిఎం గ్రామ మహాసభ కామ్రేడ్ సీతారాంఏచూరి ప్రాంగణం నందు తెల్లాకుల శ్రీనివాస్ ఇంటి వద్ద జరిగినది. మహాసభ ప్రారంభ సూచికంగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు బిల్లా విశ్వనాథం ఎగరవేశారు.పార్టీ మహా నాయకులకు సభ సంతాపం తెలియజేసి నివాళులర్పించారు. భూక్య జాలు అధ్యక్షతన జరిగిన మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గారెంటీలను చెప్పిన వంద రోజులలో అమలు చేయలేక పోయారని , అర్హులందరికీ రేషన్ కార్డ్స్ ఇవ్వకుండా రుణమాఫీకి కార్డు ప్రామాణికం పెట్టడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్రం ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతుందని ఇది దేశనికి ప్రమాదమని హితం పలికారు.కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాస్ గత మూడు సంవత్సరాల కార్యక్రమాలను చదివి వినిపించారు. అనంతరం మహాసభ నూతనకార్యదర్శిగా ఉప్పర శ్రీను ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది. ఈ సభలో మండలకమిటీ సభ్యులు గుగులోతు పంతు,బంధంశ్రీనివాస్, కందికొండ శ్రీనివాస్, పిల్లలమర్రిఅప్పారావు, కిలారుసురేష్, కూచిపూడిమురళి పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని

# ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే



ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) సెప్టెంబర్ 22/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామపంచాయతీలోని గోపి ఏరియా శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి వారి అన్నదాన కార్యక్రమనికి గుమ్మడి శ్రీనివాస్ ఆహ్వానాన్ని మణించి విచ్చేసిన మన ప్రియతమ నాయకులు . మాలోత్ రాందాస్ నాయక్ ( వైరా శాసనసభ్యులు ) . ఆయన అన్నదాన కార్యక్రమని ప్రారంభించి భక్తులు , భక్తమాతలతో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అయినా మాటలో తెలిపారు.ఆ సిద్ధి విఘ్నేశ్వర స్వామి వారి ఆశీస్సులు అందరికీ ఏళ్ల వేళలా ఉండాలని ఆ గణ నాథుడిని ప్రార్థించారు.అనంతరం ఏరియా మహిళలు మాలోత్ రాందాస్ నాయక్ ( వైరా ఎమ్మెల్యే ) కి శాల్వా మరియు పుల మలతో ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో గోపి ఏరియా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు , మహిళలు , యూత్ పాల్గొన్నారు.

# హెవెన్ డౌన్ కాలనీ అసోసియేషన్

# నూతన కమిటీ ఎన్నిక



ప్రజాగొంతుక న్యూస్ సెప్టెంబర్ 22, నాగారం.

మేడ్చల్ జిల్లా, నాగారం మున్సిపాలిటీ, గోధుమ కుంట హెవెన్ డౌన్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక ఏర్పాటుచేసిన సమావేశంలో కాలనీ నూతన అసోసియేషన్ ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీలో అధ్యక్షులు సోమని ఐలయ్య, బండారు రమేష్, ఉపాధ్యక్షులు సురేష్ రెడ్డి, అనిల్ కుమార్ మిశ్రా, ప్రధాన కార్యదర్శి పిట్టల ఈదయ్య, కోశాధికారి చిందం మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మీనుగుల నరేందర్, వరగంటి గణేష్, సహాయ కార్యదర్శులుగా కొండబోయిన రాజు, దొమ్మాట మాధవరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సాయికుమార్, కోట నరసింహ, సలహాదారులుగా ఉప్పు వెంకట్ రెడ్డి, సల్లోజు వెంకటేశ్వర్లు, శ్యామల కోటిరెడ్డి, కిషోర్ కుమార్, బండారు ప్రకాష్, గంగా నాగిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నీలకంఠం, విజయ్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, శివప్రసాద్, వివేకానంద్, బాలరాజ్ గౌడ్, నరేష్, మోహన్ నాయక్, వీరేశం, హరి కమల్, శ్రీనివాస్, కృష్ణ ఎన్నికవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు నూతనంగా ఎన్నికైన కమిటీకి అభినందనలు తెలిపారు.

## అన్ని రకాల వ్యాధులకు ప్రత్యేకమైన వైద్యులచే ఒకే

# చోట కార్పొరేట్ స్థాయిలో వైద్యం

సద్వినియోగం చేసుకోండి గుర్రం సత్యనారాయణ

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

మన గుర్రం సత్యనారాయణ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన గుర్రం సత్యనారాయణ ప్రస్తుత కాలంలో ప్రజలకు ఎప్పుడూ లేని సీజనల్ వ్యాధులు వ్యాపించి సామాన్య బీద ప్రజలు సరైన వైద్యం లేక చాలామంది చనిపోతున్నారు ఇది గమనించి చలించి పోయిన సత్యమన్న ఎలాగైనా సామాన్య ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలని నిశ్చయించుకుని ఖమ్మం పట్టణంలో మార్వెల్ హాస్పిటల్ పాత తేజస్వి హాస్పిటల్ ( డాక్టర్ గంగరాజు పాత హాస్పటల్ ) వైరా రోడ్ నందు అన్ని రకాలైన వ్యాధులకు ప్రత్యేకమైన వైద్యులచే అతి త్వరలోనే సామాన్య ప్రజల సైతం కార్పొరేటర్ స్థాయి వైద్యం అతి తక్కువ ఖర్చుతో అందించాలని మరియు చిన్నపిల్లల గురించి చాలా స్పెషలిస్ట్ అయిన డాక్టర్ను నియమించారని అతి త్వరలోనే సేవలు ప్రారంభిస్తారని తెలియజేయడమైనది




# మహాలక్ష్మి పథకంలో లబ్ధిదారులకు పత్రాలను

# అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్ల బాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:: సెప్టెంబర్ 22:షేక్ షాకీర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మరియు నాగార్జునసాగర్ కుందూరు జయవీర్ రెడ్డి ఆదేశానుసారం రేషన్ డీలర్ రామడుగు యొక్క సహకారంతో ఆదివారం నాడు కుపాష్ పల్లి గ్రామంలో అభయహస్తం కార్యక్రమం ద్వారా కేవలం 500 రూపాయలకే ఎల్ పి జి గ్యాస్ సిలిండర్ ను అందించాలనే లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని అమలు పరుస్తూ అర్హులైన లబ్ధిదారులకు పత్రాలని అందించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్ల బాలు ,మాట్లాడుతూ ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలుపరుస్తూ ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందించడమే ధ్యేయంగా ప్రజా పాలన కొనసాగుతుందని అన్నారు.

## మండల స్థాయి ఆటల పోటీలలో సత్తా చాటిన

# ఎం.జె.పి.టి.బిసి బాయ్స్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండల స్థాయి ఆటల పోటీలలో సత్తాచాటిన ఎం.జె.పి.టి. బిసి బాయ్స్ రామవరం విద్యార్థుల బాలుర విభాగంలో లో కొత్తగూడెం.ఎస్సార్ ప్రైమ్ పాఠశాల గ్రౌండ్ లో జరిగిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ లో అండర్ 14, 17 విభాగంలో ఎం.జె.పి.ఐ.బిసి బాలుర పాఠశాల విద్యార్థులు జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది వాలిబాల్ అండర్ –14లో 8 మంది విధ్యార్థులు అగురు విధ్యార్థులు,ఖో ఖో అండర్ 14 లో 6గురు విద్యార్థులు అండర్ 17 లో, 8 మంది విధ్యార్థులు కబడ్డీ అండర్ 14– 7 గురు విద్యార్థులు లో అండర్ అండర్ 17 ఒక విద్యార్థి మొత్తం 36 మంది విద్యార్థులు. జోనల్ స్థాయికి ఎంపిక కావడం జరిగింది వీరిని ఆర్.సి.ఓ బ్యూలా రాణీ మేడం.డి.సి.ఓ మేడం ఎం.ఈ.ఓ జుమ్కిలాల్ పాఠశాల ప్రిన్సిపాల్, నాజియా మేడం ఏ.టీ.పీ ఫిరోజ్ మేడం. వార్డెన్ వెంకటేష్ సర్. పి.ఈ.టి.సుధాకర్ సార్ విధ్యార్థులను అభినందించారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొనాలి అని పోత్సహించారు.

# పార్ధివాదేహాన్ని సందర్శించి, నివాళి

# అర్పించిన రవి కుమార్

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు మండలంలోని



కొనయిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్రా నర్సింహా గారి తండ్రి నర్రా చిన్న ఇద్దయ్య చనిపోయిన విషయం తెలిసి శ్రద్ధాంజలి గటించిన మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్,కాంగ్రెస్ జిల్లా నాయకులు పొనుగోటి నర్సింహా రావు,సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు రావులపాటి భాస్కర్, ఆర్ఎస్ గౌడ్, సైదిమియా తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులు

# అర్పించిన.నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం

నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గం.అనుముల మండలం,ముక్కామల గ్రామంలో గ్రామ వాస్తవ్యులు గోనె శ్రీపతి రావు హఠాత్తుగా గుండె పోటుతో మరణించటం జరిగింది. వారి నివాసంలో వారి పార్థివ దేహాన్ని సందర్శించి,పులా మాలలు వేసి నివాళులు అర్పించిననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి శ్రీపతి రావు గుండెపోటుతో మరణించటం బాధాకరం అని,వారి మరణం పట్ల వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఎమ్మెల్సీ తో పాటు మాజీ సర్పంచ్ గోనె శ్రీనివాస్ రావు,తాజా మాజీ సర్పంచ్ ముఖ్య సలహాదారుడు గోనె నరేందర్ రావు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# శివాలయం నిర్మాణానికి

# 1,20,000 వేలు విరాళం



### ఆధ్యాత్మిక భావాలు పెంపొందించుకోవాలి బొలుసని భారతమ్మ భీంరెడ్డి దంపతులు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం గుడి నిర్మాణానికి గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ డీసీసీ ఉపాధ్యక్షులు బొలుసని భారతమ్మ భీంరెడ్డి దంపతులు దేవాలయ కార్యనిర్వాహకులకు 1,20,000 వేల రూపాయల చెక్కును విరాళంగా అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన దేవాలయ నిర్మాణానికి గ్రామంలోని పెద్దలు ప్రతి ఒక్కరు పూనుకొని ముందుకు వచ్చి సముచితంగా గుడి నిర్మాణంలో భాగస్వాములు కావడం గర్వంగా ఉందని అన్నారు. అదేవిధంగా ఈ గుడి నిర్మాణానికి ఎల్లప్పుడూ నా వంతు సహకారాలు అందిస్థానని అన్నారు. గతంలో కూడా గ్రామంలో పలు దేవాలయల గుడి నిర్మాణాలకు కూడా విరాళం అందించడం జరిగిందని తెలిపారు. ఈ గ్రామంలోని గుడి పునర్నిర్మాణానికి నా వంతు సహకారాలు ఇకముందు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. తర్వాత దేవాలయం కమిటీ సభ్యులు అందరూ కలిసి ఆ దంపతులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చెలిమిళ్ల ఆనందం, గ్రామ పెద్దలు ఉడికె మంతయ్య, మడపతి గౌరవ అధ్యక్షులు కాశీనాథం, వీరసేవ సంఘం కులకచర్ల అధ్యక్షులు ఉడికె ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్, సభ్యులు పూజారి మణి, వినోద్ కుమార్, ఈశ్వరయ్య, పంతుల శివ సంతోష్, ఈశ్వరయ్య, గ్రామస్తులు భోగం శ్రీశైలం, తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం



### ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మున్సిపాలిటీలోని తాళ్ల సింగారం, పోలింగ్ బూత్ నెంబర్ 29 లో భూతు అధ్యక్షులు మట్టపల్లి యాదగిరి మరియు సభ్యత్వ సహ ప్రముఖ్ నల్ల శివప్రసాద్ ఆధ్వర్యంలో ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంటింటికి తిరిగి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ 21-09-2024 తేదీ వరకు దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల 20 లక్షల సభ్యత్వాలు నమోదు అయ్యాయని, పూర్తి లక్ష్యం వరకు ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంతకాలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేసింది తప్ప అభివృద్ధి చేయటంలో మాత్రం వెనుకబడిందని అన్నారు. 2014లో మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, ప్రపంచంలో 11 వ స్థానం నుంచి ప్రస్తుతం 5వ స్థానంలో ఉన్నామని, రాబోయే కాలంలో 3 స్థానంతో ఉంటామని, 2047 వరకు దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉంటుందని, మోడీ వికసిత భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ముక్కలుగా చేయడానికి వేర్పాటు వాదాన్ని ప్రోత్సహిస్తున్నదని, ఇక తెలంగాణ ప్రభుత్వం సమీక్షలతోనే పబ్బం గడుపుతున్నదని, అభివృద్ధి శూన్యమని, ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలమైనదని, ప్రజలలో ప్రభుత్వంపై విశ్వాసం సన్నగిల్లినదని, ఇది పూర్తి కాలం నిలిచే ప్రభుత్వం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చినకని మల్లేష్ యాదవ్,%శ్రీ% బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణ గుని శంకర్, జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, మున్సిపల్ సభ్యత్వ నమోదు ప్రముఖ్ ఆలే చిరంజీవి, దాసోజు భిక్షమాచారి, ముత్యాల భూపాల్ రెడ్డి, కాసుల వెంకటేశం గౌడ్, కట్ట కృష్ణ, నల్ల అంజయ్య, దిండు భాస్కర్, కడారి ఐలయ్య, ఉప్పు అంజనేయులు, ఊదరి రంగయ్య, బత్తుల జనార్ధన్, కడవేరు పాండు, పబ్బు వంశీ, తూర్పునూరి లక్ష్మణ్, కానుగు కొండల్, బత్తుల రాజశేఖర్, గుండెబోయిన లింగస్వామి, నల్ల లింగస్వామి, గుండెబోయిన లింగస్వామి, నల్ల బాలయ్య, ఏబీవీపీ సన్నీ, ఎడ్ల మహేష్, ఎడ్ల జగన్, ఎర్రగుని మహేష్, సుర్వి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సదాశయ ఫౌండేషన్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో...




### ఉచిత కంటి పరీక్షల శిబిరం

### ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలం, అబ్బిడిపల్లి గ్రామంలో, ఎల్విపి ఆసుపత్రి మరియు అబ్బిడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఒజ్జ కోమల శ్రీనివాస్ సహకారంతో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా అబ్బిడిపల్లి ప్రజలు నేత్రదానాలకు సహకరించడమే కాక అబ్బిడిపల్లి గ్రామ ప్రజలు ఎవ్వరు మరణించినా నేత్రదానం చేయాలని గ్రామపంచాయతీ తీర్మానం చేయడం జరిగింది. ఇలాంటి చైతన్యవంతమైన గ్రామ ప్రజలకు తమవంతు సేవలు అందించాలనే సదుద్దేశ్యంతో, ఆదివారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి కంటి పరీక్షలు 50 మంది వరకు చేయించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఒజ్జ కోమల శ్రీనివాస్ మాట్లాడుతూ, తమ గ్రామంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం పెట్టినందుకు సదాశయ ఫౌండేషన్ బాధ్యులకు, కంటి ఆసుపత్రి వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంటి ఆసుపత్రి డాక్టర్లు కె. కృష్ణ, బి. సుబ్బారావు, లోకేష్ సేవలందించగా, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు కోంగ్ర వేణు, క్యాతం మల్లేశం, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, క్యాతం సాయి కృష్ణ, మహేందర్. ఇంద్రారెడ్డి. చందు. పాల్గొన్నారు.

# సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపిన

# కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం

### పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులకు 5000 రూ, బోనస్

### ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) సెప్టెంబర్ 22 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




(కొత్తగూడెం) కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశంలో అధ్యక్షులు రాసూరి శంకర్ మాట్లాడుతూపర్మనెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులకు కూడా 5000 రూపాయల బోనస్ ప్రకటించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి యాజమాన్యానికి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. సింగరేణిలో 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని యజమాన్యం ప్రకటించింది కానీ సింగరేణిలో ఓపెన్ కాస్ట్, అండర్ గ్రౌండ్ మైన్స్, వర్కుషాప్, సి ఎస్ పి, సివిల్ మరియు ఇతర డిపార్ట్మెంటులలో దాదాపుగా 32 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు, 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వము మరియు యాజమాన్యం ప్రకటించడం వలన ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులు ఆందోళన చెందుతున్నారు దాదాపుగా సింగరేణిలో పనిచేస్తున్న 32,000 మంది ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి ఒక్కరు సీఎం పిఎఫ్, ఈపీఎఫ్ సభ్యత్వం కలిగి ఉన్నారు వారంతా రెగ్యులర్గా పనిచేస్తున్నారు కాంట్రాక్ట్ కార్మికులకు 22 జీవో అమలు చేస్తే సింగరేణి యాజమాన్యానికి 100 కోట్లు మాత్రమే ఖర్చవుతుంది 2023, 2024 సంవత్సరంలో సింగరేణికి 4,701 కోట్ల రూపాయలు లాభాలు వచ్చాయి కాంట్రాక్ట్ కార్మికులకు 22 జీవో అమలు చేయడం వలన సింగరేణి 100 కోట్లు భారం కాదని, వారి జీవితాలలో వెలుగును నిలిపిన వారు అవుతారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ 5000 రూపాయలు బోనస్ ఇవ్వాలని అలాగే 22 జీవో అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సమావేశంలో మడిపల్లి కరుణాకర్ ప్రధాన కార్యదర్శి, విజయ్, శంకర్ పాల్గొన్నారు .

# చిన్నారులను ఆశీర్వదించిన గాలి రవికుమార్ గౌడ్.




### ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన పోలేపల్లి మల్లేష్- రేణుక దంపతుల కుమార్తె, కుమారుడు గగన, అభినయ్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం ఆదివారం దర్వేశిపురం శ్రీ రేణుకా మాత సన్నిధిలోని వేద ఫంక్షన్ హాల్ నందు జరిగినది. ఈ మహోత్సవానికి గుర్రంపోడు మండల మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రావులపాటి భాస్కర్, మండల కాంగ్రెస్ నాయకులు రావుల సైదులు (ఆర్.ఎస్) గౌడ్, రావుల శ్రీనివాస్ గౌడ్, పోలేపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కరాటే పోటీలలో అత్యంత ప్రతిభ

# కనబరిచిన విద్యార్థులకు సన్మానం.

### ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



గ్లోబల్ షో టో ఖాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులు దమ్ముక కామ్ సెటోరియా కరాటే వారి ఆధ్వర్యంలో ఆదివారం రోజున కరీంనగర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయ కరాటే పోటీలలో పాల్గొన్న హుజురాబాద్ కరాటే విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి వివిధ స్థాయిలలో గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా హుజురాబాద్ లోని స్థానిక న్యూ కాకతీయ హై స్కూలులో ఆదివారం రోజున ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ నేటి బాలలు రేపటి పౌరులైన చిన్నారులను విద్యతో పాటు కరాటే శారీరకంగా మానసికంగా ఉన్నతులుగా తయారు చేయడమే కాకుండా వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచడంతోపాటు రేపటి సమాజానికి కావలసిన ఉత్తమ భావిభారత పౌరులుగా ఎదగడానికి తోడ్పడుతుందని తెలుపుతూ కరాటే ముఖ్యంగా నేటి సమాజంలో ఆడపిల్లలు తమను తాము ఏ సమయంలోనైనా రక్షించుకోవడానికి ఉపయోగపడుతుందని తెలియజేస్తూ ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ స్థాయిలో బహుమతులు పొందడానికి మార్గదర్శకులుగా నిలుస్తున్న ఎస్కే జలీల్ ని మరియు విద్యార్థులను అభినందించారు. అనంతరము బహుమతులు పొందిన విద్యార్థులను మెడల్స్ మరియు శాలువాలతో కార్యక్రమంలో పాల్గొన్న గ్లోబల్ షో టో కాన్ కరాటే డు ఇండియా గౌరవాధ్యక్షులు అంబాల ప్రభాకర్, రెండవ వార్డ్ కౌన్సిలర్ యాదగిరి నాయక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కాజీపేట శ్రీనివాస్, అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఖలీల్ హుస్సేన్, జ్యోతి రావు పూలే కమిటీ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాస్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ లీడర్ మొహమ్మద్ ఆలీమ్, ఎర్ర బజ్జు నారాయణ మరియు మహమ్మద్ సలీం తదితరులు ఘనంగా సత్కరించారు.

# ఎమ్మెల్యేను పదవి నుండి తొలగించాలి



### అంబేద్కర్ ను అవమానిస్తే ఉరి తీయాలి

### ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకుల డిమాండ్

### ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

అంబేద్కర్ ను అవమానపరిచిన ఎమ్మెల్యేను వెంటనే పదవి నుండి తొలగించి , కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆదివారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గ టిడిపి పార్టీకి చెందిన ఎమ్మెల్యే కాళ్ల మండలం ఏలూరుపాడు గ్రామంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీ ని తీసివేసి, ధ్వంసం చేసి అవమానపరిచారని ఆరోపించారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ప్రస్తుత ప్రజాప్రతినిధులందరూ ఎన్నికయ్యారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ఉండి కూడా అంబేద్కర్ ను అవమానపరచడం ఇంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఆ ఎమ్మెల్యేను పదవి నుండి తొలగించి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేశారు. ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేసి కఠిన చర్య తీసుకోకపోతే ఏపీలో టీడీపీ పార్టీ పైన తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన అవమానపరిచిన వ్యక్తులను వెంటనే ఉరితీయాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేయడం, అంబేద్కర్ ను అవమానించే మూరు?లకు తగిన శిక్షలు పడే విధంగా కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేను వెంటనే పదవి నుండి తొలగించి, ఆయనపై ఏసీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, పసుల కృష్ణ ప్రసాద్, సామల వేణుగోపాల్, సంగం దేవయ్య, ఎడ్ల ప్రభాకర్, బాపురపు సంజీవ్, ఉయ్యాల విజ్ఞాన్, ఉయ్యాల మాదేశ్, అబ్బ దిగ్నేష్ ,దామ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు కాల్వ నీరు వెంటనే విడుదల చేయాలి:

## ఆమ్ఆద్మీపార్టీ ఖమ్మం జిల్లా పరిశీలక బృందం డిమాండ్.

**ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం**



కూసుమంచి: పాలేరు సాగర్ కాల్వకు నీరు విడుదల చేయడం ద్వారా ఖమ్మం జిల్లా లో ఎండిపోతున్న వరిపోలాలను సంరక్షించాలని ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా కోర్కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు డిమాండ్ చేశారు.ఆదివారం ఆమ్ఆద్మీపార్టీ పాలేరు రిజర్వాయర్ గండి పూడ్చివేత పనులు పరిశీలన అనంతరం కూసుమంచి లో విలేకరుల నుద్దేశించి ఆయన మాట్లాడారు.గత పక్షం రోజుల క్రితం కురిసిన అతివృష్టి వలన ఖమ్మం జిల్లా రైతులు మెట్ట పంటలు దెబ్బతింటే, ప్రస్తుతం పదిరోజులు గా సాగర్ కాల్వలకుపాలేరువద్ద పడ్డ గండివలన రైతులు వేలాది ఎకరాల్లో సేద్యం చేసిన వరి పంటలు, పొలాలు ఎండలు మూలంగా ఎండి బీటలు వారు తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాలు ఆదునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినప్పటికీ ప్రకృతి విపత్తులను ఉండి ప్రజలను కాపాడడంలో వైఫల్యం చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకు పాలేరు రిజర్వాయర్ ఎడమ కాల్వకు గండిపడి గత ఇరవైరోజులుగా మరమ్మత్తులు చేసినప్పటకీ తిరిగి పడినకాడనే నీరు వదలగానే గండిపడడం నాసిరకం పని విధానం, పర్యవేక్షణ లోపం కు నిదర్శనంగా వారు ఆరోపించారు.శాశ్వితంగా పాలేరు కాల్వ మరమ్మత్తులు చేయాలంటే, కూలిన అండర్ టన్నెల్ నిర్మించాలంటే మూడు నెలల కాలం కనీసం పడుతుందని సాంకేతిక నిపుణులు చెబుతున్నారని,కానీ, తాత్కాలిక ప్రాతిపదికన పైపులు ద్వారా రెండు రోజులులో కాల్వకు నీరు అందిస్తామని పని ప్రదేశంలో సిబ్బంది చెబుతున్నప్పటికీ,అక్కడ పనులను పరిశీలిస్తే ,అలాకనిపించడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్న ప్పటికీ,రైతులు ఎండిపోతున్న పొలాలకు భరోసా ఇచ్చే పరిస్థితి ప్రభుత్వం నుండి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం పెద్ద స్థాయి ఇంజనీరింగ్ అధికారులు కూడా పని ప్రదేశంలో కనిపించలేదని ఆమ్ఆద్మీపార్టీ పరిశీలక బృందం ఆరోపించింది.ఆమ్ఆద్మీ పార్టీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వర్ణ సుబ్బారావు మాట్లాడుతూ పాలేరు కాల్వ నీరు సరఫరా లో వైఫల్యం కు బాద్యత వహిస్తూ మండలాల వారీగా సర్వే చేసి ఖమ్మం జిల్లా లో ఎండీపోయిన రైతుల వరి పొలాలకు ఎక్సగ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఒకవైపు పరిపూర్ణం గా రుణమాఫీ కాలేదు,రైతుభరోసా ఒక్క పైసా ఇవ్వలేదు, ఇటీవల తుపాను కు మెట్టపంటలు దెబ్బతిన్నాయి.సాగర్ కాల్వ గండి మూలంగా మాగాణి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పాలేర కాల్వ పై గండిని ప్రభుత్వం ప్రత్యక్ష పర్యవేక్షణలో యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ఎండిపోతున్న పంట పొలాలు కు నీరందించాలని తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ప్రకృతి విపత్తులు తర్వాత చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకునే కంటే,ముందు జాగ్రత్త చర్యలు పాటిస్తే సమస్య తీవ్రతను తగ్గించవచ్చని ఆమ్ఆద్మీపార్టీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాస్ పేర్కొన్నారు.విలేకర్ల సమావేశం లో ఆమ్ఆద్మీపార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుత్తా నాగేశ్వరరావు, మీడియా ఇన్చార్జి సూర్య దేవర సంగమేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా కోర్ కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు నేతృత్వంలో పాలేరు రిజర్వాయర్ పరిశీలించిన బృందం లో ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వర్ణ సుబ్బారావు, ఆమ్ఆద్మీపార్టీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాస్, కార్యదర్శి గుత్తా నాగేశ్వరరావు, మీడియా ఇన్చార్జి సూర్య దేవర సంగమేశ్వర ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# డా,,కొమ్ము అశోక్ యాదవ్ కి భారత సేవ రత్న అవార్డ్



**ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, జిల్లా**

భీమారం మండలం కాజిపల్లి గ్రామానికి చెందిన డా,,కొమ్ము అశోక్ యాదవ్ భారత సేవా రత్న అవార్డ్ ని ఆదర్శ కళా నిలయం ఛైర్మన్ చీరాల ప్రకాష్ చేతుల మీదుగా ఆదివారం హైదరాబాద్, కోఠి తెలంగాణ సాంస్కృతి భవన్ లో ఆదర్శ కళానిలయం 28 వార్షికోత్సవం సందర్భంగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ చీరాల ప్రకాష్ మాట్లాడుతూ సేవారత్న అవార్డును తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా,, కొమ్ము అశోక్ యాదవ్అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ గౌరవ డాక్టరేట్ రెండుసార్లు తీసుకున్న సందర్భంగా సేవా రత్న అవార్డును అందించడం జరిగింది అని ఛైర్మన్ చేరాల ప్రకాష్ తెలిపారు.ఈ అవార్డ్ ని ఛైర్మన్ తో పాటుముఖ్య నాయకుల మోహన్ రెడ్డి, సినీ నటుడు రాజేందర్, దైవ జ్ఞాన శర్మ, జబర్దస్త్ టీం అప్పారావు, వినోద్ నవీన్, గణేష్ రెడ్డి, మోహన్ లు అంద జేశారు. ఈ సందర్భంగా డా,, అశోక్ యాదవ్ మాట్లాడుతూ ఈ అవార్డ్ రాకతో నా పైన మరింత భాద్యత పెరిగిందన్నారు.నిత్యం ప్రజా సేవలోనే ఉంటానని మీడియా తో తెలిపారు.ఈ కార్యక్రమంలో మధు యాదవ్, ఎం కే రాజేష్, కృష్ణంరాజు, రవి ,రమేష్, రాజేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా

## “విద్యార్థులకు బహుమతులు అందజేత”

వ్యాసరచన పోటీలలో జిల్లా మొదటి, రెండవ ర్యాంకులు సాధించిన
ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాల విద్యార్థులు
వరంగల్, సెప్టెంబర్ 22 (ప్రజా గొంతుక):




శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి ప్రజ్ఞా వికాస్ ఆధ్వర్యంలో ఆగస్టు రెండవ తేదీన జరిగిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో హాసన్ పర్తి మండలంలోని ఎల్లాపూర్ శివారులో ఉన్న ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాలలో పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థి ఎం వినీల్ రెడ్డి జిల్లా స్థాయి మొదటి ర్యాంకు, ఎం స్నేహారెడ్డి జిల్లాస్థాయి రెండవ ర్యాంకు సాధించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు.జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశ్రమం (శ్రీ రామానుజ చార్య స్వామి విగ్రహం) ముచ్చింతల్ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతులమీదుగా జిల్లా మొదటి ర్యాంకు సాధించిన ఎం వినీల్ రెడ్డి 6000 రూపాయలు నగదు బహుమతి, రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థిని వీ స్నేహ రెడ్డి 3000 నగదు బహుమతి అందుకొని, వారి దీవెనలు తీసుకున్నారు. జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ చిట్టి రెడ్డి హారికా రెడ్డి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# సరాస్వతీ శిశు మందిర్ 2001 2002 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు




ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ పట్టణంలో ఆదివారం సరాసతి శిశు మందిర్ 2001 2002 విద్యా సంవత్సరం విద్యార్థులు అందరూ ఒకచోట కలుసుకొని స్కూలు జ్ఞాపకాలు మళ్లీ గుర్తుకు తెచ్చుకున్నారు : గత 50 సంవత్సరాలుగా సమాజంలో క్రమశిక్షణ గల పౌరులను తీర్చిదిద్దడం ద్వారా మంచి సమాజ నిర్మాణంలో శిశుమందిరాలు ఎంతో కీలకపాత్ర వహిస్తున్నాయని శ్రీ సరస్వతి శిశు మందిర్,పూర్వ ప్రధానోపాధ్యాయులు మర్రాజు రఘునాథరావు అన్నారు. రామకృష్ణాపూర్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో 2001–2002 విద్యా సంవత్సరం లో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఇదివరకు తెలుగు మాధ్యమంలో ప్రారంభమైన శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలల్లో నేడు ఆంగ్ల మాధ్యమంలో సైతం విద్యార్థులకు మంచి క్రమశిక్షణ నేర్పిస్తూ విద్యను అందిస్తున్నాయన్నారు. ఈ పాఠశాలలో 10వ తరగతి పూర్తయిన తర్వాత 22 సంవత్సరాల అనంతరం దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులతో పాటు వీరికి చదువు నేర్పిన పూర్వ ఆచార్యులు సైతం కలుసుకోవడంతో ఇక్కడ పండుగ వాతావరణం నెలకొంది. నాటి రోజులను, శిశు మందిరాల్లో నేర్పిన విలువలను నెమరేసుకుంటూ తమకు విద్యను బోధించిన గురువులను సన్మానించారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో పూలతో అలంకరించిన టాప్ లెస్ జీపులో పూర్వ ఆచార్యులను ఊరేగిస్తూ పూలను చల్లుతూ వేదిక దగ్గరికి తీసుకు రావడం పలువురిని ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం పూర్వ విద్యార్థులందరూ సాయంత్రం వరకు ఆటపాటలతో సందడి చేసి తమ గత అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు రఘునాథరావు రావు తో పాటు, మంచిర్యాల సంభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ పూదరి సత్యనారాయణ, పూర్వ ఆచార్యులు రాజు, రమాదేవి, సురేందర్,గోగు సురేష్ కుమార్, రవి, శ్రీరామ్ నర్సయ్య, రాజన్న, రాజమణి, వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# జన వికాస ఆధ్వర్యంలో సురక్ష హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం.

**ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్**



మండల పరిధిలోని పెద్దంపల్లి గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో జమ్మికుంట సురక్ష హాస్పిటల్ సహకారంతో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జమ్మికుంట జన వికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్త తీసుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె అన్నారు. దోమల వలన వచ్చే వ్యాధుల గురించి సరైన అవగాహన ప్రజలలో వచ్చినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఆదివారం పెద్దంపల్లి జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం లో వర్షాకాలంలో దోమల వలన వచ్చే విష జ్వరాలు టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్యా, జలుబు, దగ్గు ,జ్వరం, విరేచనాలు వంటి వ్యాధుల బారిన పడకుండా సురక్ష హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 130 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని పబ్బు సులోచన అన్నారు. ఈ కార్యక్రమంలో సురక్ష హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తిరుపతి, అనిల్, కుమార్, సాల్మన్, పల్లవి, పాష, హాస్పిటల్ సిబ్బంది, కోఆర్డినేటర్ కే సుమలత, ఏ స్వాతి, మాజీ ఎంపీపీ దొడ్డే మమత ప్రసాద్, మాజీ సర్పంచ్ ఇల్లందుల అన్నపూర్ణ రామరాజు, పీ ఎస్ సి ఎస్ సి సింగిల్ విండో డైరెక్టర్ అయిత కుమార్, ఉపసర్పంచ్ గూడూరి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడుకామారెడ్డికి. హాస్య బ్రహ్మా. బ్రహ్మానందం రాక.

**ప్రజా గొంతుక. కామారెడ్డి ప్రతినిధి. సెప్టెంబర్ 21.24**



నేడు హాస్యబ్రహ్మ బ్రహ్మానందం కామారెడ్డి జిల్లా కేంద్రానికి సోమవారం నాడు హాస్యనటుడు బ్రహ్మానందం వస్తున్నారని బాంబే క్లాత్ హౌస్ అధినేత లాల్ సెట్ రాజకుమార్ సెట్ ఒక ప్రకటనలో తెలిపారు నిజాంసాగర్ చౌరస్తా కావేరి హెూటల్ పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన రెండవ బ్రాంచ్ వస్త్ర దుకాణాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభిస్తారని బాంబే క్లాత్ హౌస్ అధినేత రాజకుమార్ లాల్ సెట్ తెలిపారు తమ షాపులో అతి తక్కువ ధరలో బట్టలు విక్రయిస్తున్నామని కావున ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు కామారెడ్డి జిల్లా ప్రజలు విచ్చేసి తమకు నచ్చిన వస్త్రాలు కొనుగోలు చేయాలని ఆయన కస్టమర్లకు తెలిపారు రేపు బ్రహ్మానందం కామారెడ్డి జిల్లా కేంద్రానికి వస్తుండడంతో ఆయన అభిమానులు ఎదురుచూస్తున్నారు కామారెడ్డి లో బాంబే క్లాత్ హౌస్ లో హెూల్ సేల్ రేట్లకే రిటైల్ అమ్మడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

# మండల ప్రజలందరి ప్రశంసలు పొందుతున్న ఎస్సై కిన్నెర రాజశేఖర్




**ఎస్పీ రోహిత్ రాజ్ చేతులమీదుగా క్యాష్ రివార్డ్ ప్రశంస పత్రం ప్రజా గొంతుక సెప్టెంబర్ 22 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి**

అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన క్రైమ్ మీటింగ్ లో ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా క్యాష్ రివార్డ్ తోపాటు ప్రశంస పత్రాన్ని అందుకున్న ములకలపల్లి మండల స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్.ఎస్సై కిన్నెర రాజశేఖర్ కు వచ్చిన క్యాష్ రివార్డు పదివేల రూపాయలు కాగా తన సొంత నగదు ఇరవై వేల రూపాయలు కలుపుకొని ఇటీవల ములకలపల్లి మండలంలో సీతారాంపురం పంచాయతీలో ముర్రేడు వాగు బ్రిడ్జి వద్ద స్కూల్ పిల్లల ఆటో ను వేగంగా వచ్చి వ్యాన్ ఢీకొనడంతో,ఆ రోడ్డు ప్రమాదంలో వికే రామవరం గ్రామానికి చెందిన రచ్చ ఉపేందర్.కుమారుడు ఈశ్వర్ మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి ఐదు వెయిలు రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు.వీకే రామవరం మాజీ సర్పంచ్ కుంజా భాస్కర్ కుమారుడు మోక్షిత్ రాజ్ గాయపడగా వారి నివాసానికి వెళ్లి ఐదు వేల రూపాయలను అందజేయడం జరిగింది.అదేవిధంగా మిగిలిన ముగ్గురు విద్యార్థులు ఖమ్మంప్రవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విద్యార్థులు తో పాటు డ్రైవర్ కూడా ఫోన్ పే ద్వారా ఐదు వేల రూపాయలు చొప్పున నగదును సహాయం చేయడంతో స్థానిక ఎస్సై విధి నిర్వహణలో మండల ప్రజలందరి ప్రశంసలు పొందుతున్నారు.

# ప్రైవేటు ఉపాధ్యాయులు అరాల రమేష్ యాదవ్ కు సన్మానం

**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**




హైదరాబాదులోని ఖైరతాబాద్ ప్రెస్ క్లబ్ లో యాదవ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన యాదవ సంఘానికి చెందిన ప్రైవేటు ఉపాధ్యాయులకు గౌరవ సన్మానం చేసినట్లు సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ప్రైవేటు ఉపాధ్యాయులు అరాల రమేష్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 19 సంవత్సరాలుగా ప్రైవేటు ఉపాధ్యాయునిగా విద్యార్థులకు బోధిస్తున్నట్లు చెప్పారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన సిద్ధార్థ హైస్కూల్లో 15 సంవత్సరాలు, ప్రస్తుతం విద్యా భారతి హై స్కూల్లో ప్రైవేటు ఉపాధ్యాయ విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సామాజిక కార్యకర్తగా, కోమటికుంటకు చెందిన శిష్యురాలు సింగం ఝాన్సీ సింగర్ గా రాణించటానికి తన ప్రోత్సాహాన్ని అందించినట్లు తెలిపారు. ఇటీవల కాలంలో హైదరాబాదులో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తనను గౌరవ సన్మానం చేసినట్లు వెల్లడించారు. తాను ప్రైవేట్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్నప్పటికీ పలువురు సన్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసినట్లు, వృత్తి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు

# నిర్మల్ జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపద్యాయ సంఘం ను ఏకీగ్రవంగా ఎన్నిక.

**రాష్ట్ర అధ్యక్షులు. కొంగల వెంకటి. ప్రజా జనహితం కామారెడ్డి . తాను సెప్టెంబర్.21.**



నిర్మల్ జిల్లా. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కమిటీ నీ రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకట్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు మార్పక బీమయ్య, ప్రదానకార్యదర్శి మోహన్,కోశాధికారి భీం భగత్,కార్యదర్శి,పోశెట్టి,ఉపాధ్యక్షులుగా అమృత్,రాజేశ్వర్, మహిళా కార్యదర్శి గా సుశీల, ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమములో లింగన్న,దాస్ రాం, గంగాధ ర్ పాల్గొన్నారు

# తల్లిదండ్రులను ఆదుకోకపోతే స్థిరాస్తి జప్తు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

**ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.**



ములుగు సెప్టెంబర్ 22: నవ మాసాలు మోసి, చిన్నప్పటి నుండి వయసు వచ్చేవరకు అల్లారి ముద్దుగా పెంచి, చివరికి వివాహం చేసిన అనంతరం తల్లిదండ్రులను పట్టించుకోకపోవుతున్న యువకులపై సీనియర్ పౌరుల పోషణ చట్టాన్ని అమలు చేయబడునని, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అంతే కాకుండా వారసత్వపు ఆస్తిని అక్రమంగా పట్టా చేసుకుని వ్యవసాయం చేస్తున్న వారిపై 1977 చట్టాన్ని అమలు చేస్తూ, కేసులు నమోదు చేయబడునని, కన్న తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కొడుకులు పట్టించుకోక పోతున్న ఈ సమయంలో ఈ చట్టాలను అమలు చేయడం జరుగుతున్నదని అన్నారు.కొద్ది రోజుల క్రితం ములుగు మండలం, జాకారం గ్రామానికి చెందిన మామిడి శెట్టి చిన్న మల్లయ్య కు ఇద్దరు కుమారులు ఉండగా, మల్లయ్య కు సంబంధించిన వ్యవసాయ భూమిని కొడుకుల అక్రమంగా పట్టా చేయించుకుని, తల్లి దండ్రులను పట్టించుకోక పోవడంతో, చిన్న మల్లయ్య మండలంలోని రెవెన్యూ అధికారులను సంప్రదించారు. ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ విజయభాస్కర్ విచారణ జరిపించగా, అక్రమం చేసుకోవడం నిర్ధారణ కావడంతో టీఎస్, ( పిఓ టి )1977 యాక్ట్ ప్రకారం తిరిగి భూమిని మల్లయ్య చెందే విధంగా నిర్ణయం తీసుకోవడంతో పాటు, 2007 సీనియర్ పౌరుల పోషణ చట్టం ప్రకారం, తల్లిదండ్రుల పోసిన భారం తీసుకోవాలని ఆయన కుమారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఇదే క్రమంలో వెంకటాపూర్ మండలం, నల్లగుంట గ్రామానికి చెందిన గొడిశాల సమ్మక్క, భర్త రాజయ్య గత కొద్ది సంవత్సరాల క్రితం మృతి చెందగా, ఆమెకున్న ఇద్దరు కుమారులు పట్టించుకోక పోవడంతో దీనిపై సైతం విచారణ జరిపించి, ఇద్దరు కుమారులు తల్లి పోషణ చూసుకోవాలని ఆదేశించ డంతో పాటు, ఖర్చులు నిమిత్తం ప్రతి నెల 2000 రూపాయలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగినది. జిల్లాలో అధికారులు తీసుకున్న చర్యల పట్ల వృద్ధులలో సంతోషం కనిపిస్తున్నది. వృద్ధులకు ఎవరైనా కొడుకులు పట్టించుకోని పక్షంలో జిల్లా కలెక్టర్, రెవిన్యూ డివిజన్ అధికారుల కార్యాలయం లో సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో ఉన్నటువంటి అక్షయ ఫంక్షన్ హాల్ నందు కొర్రాజుల గుట్ట స్కూల్లో నన్నపనేని మోహన్ స్కూల్ 10 వ తరగతి 1990-91 సంవత్సరంలో చదువుకున్నటువంటి విద్యార్థినీ విద్యార్థులు 33 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు,ఈ యొక్క కార్యక్రమానికి తోటి విద్యార్థిని, విద్యార్థులు హైదరాబాద్,విజయవాడ, గుంటూరు,ఏలూరు, భీమవరం, ఖమ్మం, సుమారు వందమంది ఈ యొక్క కార్యక్రమానికి పాల్గొన్నారు, యొక్క అపూర్వక కలయికను ఉద్దేశించి విద్యార్థినీ, విద్యార్థులు, చాలా సంతోషం గా ఉందని 33 సంవత్సరము తర్వాత కలవడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థిని,విద్యార్థులు వారి యొక్క సంతోషాన్ని ఆనంద పరవశమై వ్యక్తపరిచినారు,ఈ యొక్క కార్యక్రమంలో చీకట్ల శరత్ బాబు, సిద్ధాంతపు వాసు,ఎర్రం శెట్టి పరశురాం, పంద సత్యానంద్,దేగల కిరణ్ కుమార్, కామెర్ల రవి,కటారి కృష్ణారావు,బర్ల ప్రభాకర్,కడాలి నాగరాజు,కుంచాల సదానందం,కిలిమి రామ్మోహన్ రెడ్డి, శ్రీపాద పావని,గోవ్వాల కనకదుర్గ,సత్య అనంతలక్ష్మి, నీలిమ,రాజ్యలక్ష్మి,సూర్య ప్రభ,స్వర్ణ లత,లలిత,కనక శ్రీ, సరస్వతి,పద్మజ,ఒగ్గు సంపత్ కుమారి, గంజి నాగ వెంకటలక్ష్మి,రామలక్ష్మి, ఉమాదేవి,తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సేవలను మరింత విస్తరిస్తాం

**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి బాధ్యత**

**అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముప్పారపు నరేందర్, తోట కిరణ్**




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సమాజ సేవలో

గ్రీన్ క్లబ్ సేవలను మరింత విస్తరిస్తామని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సూర్యాపేట అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముప్పారపు నరేందర్, తోట కిరణ్ అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ కన్వెన్షన్ హాల్ లో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సూర్యాపేట 8వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అన్నారు.విరివిగా మొక్కలు నాటి సంరక్షిస్తేనే ముందు తరాలకు భవిష్యత్ బాగుంటుందని అన్నారు.పెరుగుతున్న కాలుష్యానికి విరుగుడు పచ్చదనాన్ని పెంచడమేనని పేర్కొన్నారు.వాతావరణ సమతుల్యతను కాపాడాలన్నారు.పుడమికి, పర్యావరణానికి ఎంతో హాని చేసే సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడకాన్ని ఆపివేయాలని కోరారు. ప్రతి ఒక్కరు చేతి సంచులను, త్వరగా ప్రకృతిలో కలిసిపోయే వస్తువులనే వినియోగించాలని అన్నారు.పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి ప్రత్యేక దినాలలో మొక్కలను నాటి సంరక్షించాలని అన్నారు. వేడుకలలో డిస్పోసల్ ప్లేట్స్, గ్లాసులకు బదులు స్టీల్ ప్లేట్స్ గ్లాసులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.విద్యార్థి దశనుండే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. పలువురు సభ్యులు భవిష్యత్తు కార్యచరణపై సలహాలు సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ సలహాదారు న్యాయవాది శశిధర్, పీఆర్ఓ గండూరి కృపాకర్, సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, వ్యాపారవేత్త ముప్పారపు నాగేశ్వరరావు, రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు గండూరి ప్రకాష్, చల్లా లక్ష్మీకాంత్, హీరో షోరూం అధినేత రాచర్ల కమలాకర్, మిర్యాల వెంకటేశ్వర్లు, ఉప్పల శ్రవణ్, రిటైర్డ్ లెక్చరర్ పోతుగంటి లక్ష్మీనారాయణ, యోగా గురువు చాడపాపిరెడ్డి, భాస్కరాచారి, కక్కిరేణి చంద్రశేఖర్ , పబ్బతి వేణుమాధవ్, కొత్త మల్లికార్జున్, గుండా ఉపేందర్, తికుళ్ళ సాయిరెడ్డి, నరేందుని విద్యాసాగర్ రావు, కందిమల్ల రమేష్, దారం శ్రీనివాస్, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, మాడిశెట్టి శ్రీనివాస్ ,కర్నాటి నాగేశ్వరరావు, బిక్కు మల్ల ఉపేందర్, బాలకృష్ణ, చలపతిరావు,శ్రీదేవి, పద్మ, హేమమాలిని, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం జనగాం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిర్రా వీరస్వామి

**ప్రజా గొంతుక న్యూస్, ప్రతినిధి/జనగామ:**



బీసీ సంక్షేమ సంఘం జనగాం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా లింగాల గణపురం మండలం కుందారం గ్రామానికి చెందిన చిర్రా వీరస్వామి నియమితులయ్యారు.అలాగే బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా జనగాం మండలం శామీర్పేట గ్రామానికి చెందిన గుర్రాల సురేష్ నూ నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య(రాజ్యసభ సభ్యులు),బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ లు ఉత్తర్వులు జారీ చేశారు.హైదరాబాద్ లోని బీసీ భవన్ లో నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్రా వీరస్వామి కురుమ మాట్లాడుతూ బీసీల హక్కులు,రిజర్వేషన్ల అభివృద్ధి,రాజ్యాధికారం,కోసం నిరంతరం పోరాటాలు చేస్తానని , తెలియజేశారు.

# కేటీఆర్ తాట తీస్తాం..

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు వి.ఛత్రు నాయక్



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

'బామ్మర్ది కథతో బద్మాష్?నాటకాలు ఆడటం బంద్ చేయ్ కేటీఆర్' అంటూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు వి.ఛత్రు నాయక్ ఫైర్ అయ్యారు.ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని అరాచకాలే అని మండిపడ్డారు. ప్రజలను వదిలేసి, బంధువులకు దోచి పెట్టడమే లక్ష్యంగా పనిచేశారని విమర్శించారు. వాళ్ల విధానాలే తాము అనుసరిస్తున్నామనే భ్రమలో కేటీఆర్ అడ్డగోలుగా ఆరోపణలు చేస్తుండన్నారు. కేంద్ర పథకమైన అమృత్ టెండర్లలో అక్రమాలు జరిగాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు భవిష్యత్తులేదని తెలిపోవడంతో, కేటీఆర్ నోటికొచ్చిన అబద్ధాలాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ ప్రజలకు దూరమైన ప్రభుత్వమైతే, కాంగ్రెస్ ప్రజలకు దగ్గరైన ప్రభుత్వం అనేది కేటీఆర్ గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పరిష్కరిస్తూ ప్రజలకు దగ్గరవుతున్నదన్నారు.గతంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరినందుకు నజరానాగా పాలమూరు రంగారెడ్డి వర్క్‌లు ఇస్తే, ఆయన అల్లుడు సృజన్ రెడ్డి చేసింది వాస్తవం కాదా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందే సృజన్ రెడ్డికి, కేటీఆర్‌కు మధ్య వ్యాపార సంబంధాలు ఉన్న విషయం వాస్తవం కాదా? అని నిలదీశారు. కేటీఆర్‌కు ఉన్న బినామీల్లో సృజన్ రెడ్డి ఒకరనే సంగతి తెలంగాణ ప్రజలందరికీ తెలుసునని చురకలు అంటించారు. అమృత్ టెండర్లలో సృజన్ రెడ్డి కంపెనీకి టెండర్ వచ్చిందని కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారని, అయితే టెండర్లు పిలిచినప్పుడు ఆర్థికంగా సాంకేతికంగా అనుభవం ఉన్న కంపెనీలు మాత్రమే టెండర్ల పాల్గొంటాయనే విషయం మాజీ మంత్రికి తెలియాదా? అంటూ నిలదీశారు. స్టార్ టాప్ కంపెనీలు ఆర్థికంగా ఉండి, సాంకేతిక అనుభవం లేకపోతే, జాయింట్ వెంచర్ పెట్టుకొని టెండర్లలో పాల్గొంటారని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలోనే కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కాలంలో హెచ్ఎండిఏ పరిధిలో ఎన్ని భూములను కన్వర్షన్ చేశారు? ఎన్ని బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇచ్చారు? అనే అంశాలపై ఎంక్వైరీ చేస్తామన్నారు. ఈ అనుమతుల్లో జరిగిన అక్రమాలపై సీబీసీఐడీ విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# వైభవంగా విఘ్నేశ్వరుడి నిమజ్జనం

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని చీమలపాడు గ్రామంలో విఘ్నేశ్వరుడి విగ్రహా నిమజ్జనాన్ని గ్రామస్తులు వైభవంగా నిమజ్జనం చేశారు. ఆదివారం గ్రామస్తులు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించి మేళ తాళాలతో గ్రామస్తులు నాట్యంతో గణనాథుడిని గ్రామస్తులు గ్రామంలో ఉరేగింపుగా భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ సమీపంలోని తాళి పేరులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# వడ్డర ఓబన్న విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా -పిట్ల మల్లేష్ వడ్డెర

**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**





కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం జీడిమెట్ల మల్లికార్జున గుట్టలో వడ్డెర ఓబన్న విగ్రహానికి తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేయిస్తానని తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా నియమితులైన పీట్ల మల్లేష్ హామీ ఇచ్చారు.

ఆదివారం జీడిమెట్ల మల్లికార్జున గుట్టకు చెందిన వల్లెపు శ్రీను, అలకుంట్ల హనుమయ్య, ముదంగుల హనుమంతు, గోదెండ్ల పరమేష్, వల్లెపు యాదయ్య, రేపని ఎల్లయ్య తదితరులు తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ లో రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా పీట్ల మల్లేష్ ఎన్నికైన సందర్బంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.అలాగే మల్లికార్జున గుట్టలో వడ్డేర ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలని అనుకుంటున్నామని వారికి వివరించగా వెంటనే స్పందించి వడ్డేర ఓబన్న విగ్రహం తాను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్ తో కలిసి రాజేంద్ర నగర్ వేముల శ్రీనుని కలిసి సంఘం ఈవిషయాలపై చర్చించారన్నారు.ఒడ్డెర ఓబన్న విగ్రహాన్ని తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చిన పిట్ల మల్లేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక వడ్డెర సంఘం నాయకులు తమ ప్రాంతంలో వడ్డేర ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటుకు కృషి చేయాలని వడ్డెర్ల కోసం తెలియని వారి కూడా తెలిసే అవకాశం ఉందని, ప్రతి వడ్డెర నాయకులు ఈ విషయంపై స్పందించాలని, ఓబన్న విగ్రహం కోసం ప్రయత్నాలు చేయాలని కోరుకుంటున్నామని తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి సంతాప సభ



**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ నగర్ మండలం ఆదివారం రోజున వెనక్కిరాల గ్రామంలో జిట్టా యువసేన మరియు శ్రేయోభిలాషులు ఆధ్వర్యంలో స్వర్గీయ జిట్ట బాలకృష్ణ రెడ్డి సంతాప సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో చింతల నారాయణ మాట్లాడుతూ జిట్టా బాలకృష్ణారెడ్డి గారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ వాదాన్ని గల్లి నుండి ఢిల్లీ దాకా ఉద్యమాన్ని తీసుకెళ్లిన ఏకైక నాయకుడు జిట్ట బాలకృష్ణారెడ్డి గారు ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ సింగల్ విండో డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి జాన మల్లేష్, చిలకమర్రి బసవయ్య చింతల వెంకటేష్ హరీష్ రెడ్డి చాడ విజయ్ కుమార్ వారు పాల్గొన్నారు.